# కలహకారణం

## బి. నాదమునిరాజు

"భగవాన్!" చదువుతున్న పుస్తకాన్ని విసరికొట్టి రెండు చేతులతోను తల గట్టిగా పట్టుకున్నాడు రామారావు.

వంటింట్లో కచులాట జరుగుతోంది. అత్తాకోడళ్లు ఒకరిమీద మరొకరు సున్నితంగా మాటల బాణాల్ని విసురుకుంటున్నారు. రోజురోజుకీ సమస్య తీవ్రరూపం ధరిస్తోంది తన సాంసారికశాంతిని భగ్నపరుస్తోంది. మరి కాసేపు తనాలానే కూర్చుని వుంటే ఇద్దరిలో యెవరో ఒకరు తన్ను సమీపిస్తారు. "పెద్దదాన్నని యేమాత్రమైనా భావిస్తోందేమో చూడరా! అబ్బాయ్!" అనే తల్లికి "చూడండి! కూరదగ్గరనుంచి నే కట్టుకునే చీరరంగువరకు ఆమెఇష్టమయే! నాకు వ్యక్తిత్వంలేదా?" అనే శారదకి తనేం జవాబు చెప్పగలుగుతాడు?

రామారావు లేచి తిన్నగా బయటకు నడిచాడు. బయట వెన్నెల మెరిసిపోతోంది. నగరవీధులు అలసి అలసి ఆయాసం బాపుకునేందుకు విశ్రాంతి కుపక్రమించే లాగున్నవి. జనసందోహాల స్థానే అక్కడొకరు, ఇక్కడొకరు సంచరిస్తున్నారు. రామారావు మెల్లగా అడుగులు వేసుకుంటూ నడుస్తున్నాడు. అతని ఆలోచనలన్నీ తనసంసారంపైపుగానే సంచరిస్తున్నవి. ఆనందమయమని అనుకున్న తన జీవితంలో ఎందుకీ అప్రశుతి? పురాణాల్లో మొదలయి, జానపదగాథల్లో పరాకాష్ఠ నందుకొని, సాంఘిక కథల్లోకూడ కనుపించే అత్తాకోడళ్ల కలహాల్ని వాస్తవిక సంఘటనల ఛాయా స్వరూపాలుగానైనా తనెన్నడూ భావించేవాడుగాడు. అథవా, ఎక్కడైనావున్నా, అజ్ఞానం, లేమి అందుకు కారణాలని అనుకునేవాడు. కాని...ఇవేమిటికి నెత్తిన మొత్తినట్లు ఈ సమస్య తనకే యెదురైంది. చిలికి చిలికి గాలివాన అయినట్లు రోజురోజుకీ భరింపరాని సమస్యగా తయారవుతోంది. తన పెళ్ళయిన మరుయేడాదే ప్రారంభమై, ఇప్పటికి ప్రస్ఫుటంగా కనుపించే, భార్య, తల్లిమధ్య భావవైరుధ్యమూ, అసహనము హటాత్తుగా ఆనాడే తను కనుక్కున్నట్టుగా విసుపోయాడు రామారావు. ఎప్పటికప్పుడు "సర్దుకపోతారులే!" అనే అలసత్వంతో వారి కచులాటల్ని గురించి అంతగా ఆలోచించక పోవటమే అందుకు కారణం కావచ్చు.

రామారావు తన ఆలోచనల్ని పొడిగించుకున్నాడు.

అమ్మ! ఎంతమంచిది. తను చిన్ననాటి నుంచి తన తల్లినిచూచి గర్విస్తూవుంటాడు. చుట్టుప్రక్కలేకాదు, తన కుటుంబాన్నెరిగిన వారంతా కూడ తనతల్లిని ముక్తకంఠంతో శ్లాఘించేవారే! తన పదోయేటనే పితృప్రేమకి దూరమయినా ఆ లోటు తనకు కనుపింప చేసిందిగాదు. ఆ ఓర్పు, ఆ దయ, ఆ సౌజన్యము పేరుకుమాత్రమే గాదు నిజంగా ఆమె సీతాదేవే అని యెందరో తన ప్రత్యక్షంలోనే గాకుండా పరోక్షంలోకూడ తన తల్లినిగురించి మాట్లాడుకోటం తను వినివున్నాడు. ఆమె పంచప్రాణాలు తనమీదే. తన కెప్పుడైనా జలుబు చేసినా ఆమెప్రాణం విలవిలాడుతుంది! తను పరీక్షల్లో పాసయినప్పుడు ఆమె పడ్డ సంబరము, తన కున్నతోద్యోగము లభ్యమయినప్పుడు ఆమె పొందిన ఆనందానుభూతి, వాటికంటే మిన్నగా శారద, తను పెళ్ళిపీటలమీద కూర్చునప్పుడు ఆమె కార్చిన ఆనందాశ్రువులు, తను జీవితంలో యేనాడైనా మరువగలుగుతాడా? 'నా కోడలు అందాలరాణి, ఒప్పులకుప్ప' అని ఆమె గర్వంగా చెప్పుకుంటున్న మాటలు తన చెవుల్లో ఇంకా గింగురుమంటూనే వున్నవి. అలాంటి అమ్మ......

"అబ్బ!" మరింక వూహించలేక పోయాడు తల్లినిగూర్చి రామారావు. భారంగా నడుస్తున్న రామారావు ఊహలు భార్యమీదికి మరలాయి.

శారద! అమ్మలాగే శారదకూడ సార్థక నామధేయురాలు. శారదని తను ప్రేమించి పెళ్లాడకపోయినా తనతల్లి పొగడలు విని, విని హృదయంలో ఆమెని గూర్చిన ఒక రూపకల్పన చేసుకున్నాడు తను. తీరా పెళ్లిచూపులకు వెళ్లితే ఆ కల్పనారూపమే వాస్తవంగా తనయెదుట ప్రత్యక్షమైనట్లు భావించి మురిసిపోయాడు. 'ఇంటర్మీడియేట్' వరకు చదవటమేగాదు, బంగారుకు సువాసన అబ్బినట్లు ఆ చదువుకి తగ్గ సదుణాలు ఆమెలో వున్నట్టు వూహించాడు. ఈ ఆరేళ్ల సాంసారిక జీవితంలో తనవూహ నిజమేనని ఋజువైందికూడ. 'అత్తయ్య ఎంతమంచిది! ఆమె దేవత!' అని శారద పెళ్ళయిన క్రొత్తలో యెన్నోసార్లు తనతో అంది. కాని....శారదకూడ....సర్దుక పోలేదేం?

తనదృష్టిలో ఇద్దరూ మంచివాళ్లే, ఇద్దరూ విశాలహృదయులే, ఇదరూ ప్రేమా సౌహార్ద్రాలు గలవాళ్లే...కాని యేమిటిది? ఇదరిలో ఏ ఒక్కరు సహనం చూపినా ఈ సంఘర్షణ లెందుకువస్తాయి?

ఎంతగా ఆలోచించినా రామారావు ప్రశ్నకు జవాబు లభ్యం కాలేదు. ప్రశ్న ప్రశ్న రూపంలోనే వుంది.

ఒక్కసారి బజారంతా అలా చుట్టి తిరిగి ఇలు చెరుకున్నాడతను.

నాలేళ్ల కుమారుడు సుధాకర్ వచ్చీరాని ముద్దు మాటలతో ముచ్చటగా పద్యం చదువుతూంటే, శారద, తల్లీ ఇద్దరూ పకపక నవ్వుతూండటం గమనించిన రామారావు ఆలోచనలు గాలి కెగిరిపోయినవి. తేలికైన మనసుతో అతడుకూడ వారి ఆనందంలో పాలుపంచుకున్నాడు.

## 2

"శశీ...ఆటలాడుకుందాంలా!" రెండు జడలు ముచ్చటగా వేసుకుని ఆరిందాలా పావాడా కుచ్చెళ్లు చేతబట్టుకొని బుగ్గన చెయ్యెట్టుకుని రేడియో వింటున్న శశిని ఆహ్వానించాడు సుధాకర్.

ఆ అమ్మాయి తన విశాల నయనాల్ని గుండ్రంగా త్రిప్పి "నేను పాట వింటున్నాగా!" అంది.

సుధాకర్ ఒక నిముషంపాటు దిక్కుముఖం వేసుకుని నిలుచుండి తర్వాత తీవ్రంగా శశివంక చూచి విసురుగా తోటలోకి నడిచాడు.

మరికొన్ని క్షణాల్లోనే శశికూడ నలువేపుల ఒకసారి దృష్టి సారించి ఏవి యెరుగనిదానిలా తోటలోకి దారి తీసింది. ఏదో వ్రాసుకుంటూ ఇదంతా గమనిస్తున్న రామారావు తనలో తానే మెల్లగానవ్వుకున్నాడు. అదే గదిలోనే స్వెటర్ అల్లుకుంటూ కూర్చున్న శారద, భగవద్గీత చదువుతున్న సీతమ్మల ముఖాల్ని గూడ చిరుదరహాసాలు పొడచూపాయి. సీతమ్మ హాసంలో మురిపి

పోయి ఆనందించటం- కాని శారదహాసంలో ఆనందంతో పాటే ఒహారహమైన వింత భావం ఇట్టే—కనుపించి అట్టే మాయమయి నట్లనిపించింది రామారావు దృష్టికి.

రామారావు గారి ప్రక్కింటిలో క్రొత్తగా చేరిన ఆఫీసర్ గారి అమ్మాయి శశి. దబ్బపండులాంటి శరీరచ్ఛాయ, కొన దేరిన నాసికాగ్రము, చిన్ని నోరు, విశాల నయనాలు—ముద్దుగా అనిపించి ముద్దెట్టుకోవాలనిపించే చక్కని పాప! చిత్రమేమిటంటే ఆ రెండు కుటుంబాలింకా సరిగా పరిచయమైనా కాలేదు. కాని...పిల్లలిద్దరూ ఎప్పుడో కలసిపోయారు. ఎప్పుడూ జంటగా తిరిగేవారు! రోజూ కొన్ని గంటలపాటైనా సుధాకర్ శశి ఇంట్లో వుంటాడు. అలానే శశికూడ! సాయంకాలాల్లో సీతమ్మ పిల్లలిద్దర్నీ చెరో ప్రక్క కూర్చుండబెట్టుకొని పిటకథలతో పాటు, ఓనమాలు, ఒకట్లు వారిచేత పలికించేది. శశి, సీతమ్మను అమ్మమ్మగా చేసుకుంది. శారద అక్కయ్య! రామారావు మామయ్య! అలానే సుధాకర్ కూడ శశి అమ్మానాన్నల్ని అత్తామామల్నిగా చేసేసుకున్నాడు. చీకూ చింతలుగాని, ఈర్ష్యాసూయలుగాని దరిచేరని శిశుహృదయాలు మానవత్వానికి దర్పణాలాంటివేమో! అపవిత్రంగాని స్ఫటికంలాంటి వారి హృదయాలిట్టే కలసిపోతవి.

రామారావు ఇంట్లో వున్నప్పుడల్లా ఆసక్తిగా ఆ పిల్లల చర్యల్ని గమనించేవాడు. తను చూస్తూన్నట్లనిపిస్తే, వారి ఆటల్లోని స్వేచ్ఛకు భంగం వాటిల్లుతుందేమోనని పేపర్ చాటునుంచిగాని, లేక, వారు తన వంక చూసినప్పుడు మరెటువైపో దృష్టి నిగిడ్చినట్లు నటిస్తూగాని పరికించేవాడు. సీతమ్మ ఇప్పుడు ఇద్దరు బిడ్డల సంరక్షకురాలు! ఆ వృద్ధ మాతృహృదయంలో వాత్సల్యం, ప్రేమ వెల్లివిరిసిపోతూన్నట్లనిపించేవి. శారదకూడ సుధాకర్‌తో పాటే శశిని ప్రేమగానే చూచేదిగాని, అందులో పరిపూర్ణత లేనట్లు, వెలితికొట్టవచ్చినట్లనిపించేది రామారావుకి. ఆమె ఎంత దాచుకోయినా అప్పుడప్పుడు కొద్దిగా విసుగు, కొద్దిగా యేహ్యభావమూ శశియెడ ప్రదర్శిస్తూనే వుండేవి. ఇవన్నీ గమనించే రామారావు: మనుష్యుల మనస్తత్వాలకి కొలతలేమిటా అని ఆలోచించేవాడు. ఇవన్నీ అతిసున్నితమైన విషయాలు! కాని... నిశితదృష్టిగల రామారావుకు ఇవే ప్రధాన సమస్యలు!

ఒక రోజు సాయంకాలం, రామారావు ఇంటిముందున్న తోటలో పిల్లలిద్దరూ ఆడుకుంటున్నారు. పక్షుల కలకలారావంతో పాటే పిల్లల కేరింతలు, సాయంసంధ్య వింత శోభలాగే వారి ముఖాలపైన కనుపించే ఆనందాతిరేకము, మెల్లగా స్పృశించే చల్లగాలిలాగే వారి చిరుదరహాసాలు—పిల్లలిద్దరూ ప్రకృతిలో లీనమయినట్లు — ప్రకృతిలో ఒక భాగమైనట్టే కనుపిస్తున్నారు. తోటలో ఒక మూల చిన్న సుంకేసల చెట్టుంది. ఆ చెట్టు ప్రక్కనే ఒక గన్నేరు మొక్క నిలువెత్తునా పెరిగివుంది. ఆ గన్నేరు చెట్టు చిరుకొమ్మమీద పూర్తిగా వికసించి అరచేయి వెడల్పున రక్తవర్ణంతో సాయంకాలపు నీరెండ ప్రతిఫలిస్తూ ఒక పువ్వుంది. పరుగులుతీస్తున్న శశిదృష్టి ఆ పువ్వుమీద పడింది. అలాగే చెట్టు క్రింద నిలుచుండి మొగం పైకెత్తి కనురెప్పలలారునూ ఆ పువ్వు కేసి చూస్తూవుండిపోయింది. మరికాసేపట్లో తన్ను సమీపించిన సుధాకర్‌కి చెయ్యెత్తి ఆ పూవువేపు చూపిస్తూ "చూడు! ఎంత బావుందో!" అంది శశి.

"కావాలా? కోసివ్వనా?" మొనగాడిలా అడిగాడు పిల్లాడు.

'అందదుగా!' ఆడపిల్లకు సహజంగా వుండే వాస్తవికదృష్టిని కనబరచింది శశి.

"నే కోసిస్తాగ!" మునిగాళ్లమీద నిలుచుండి గన్నేరుకొమ్మని అందుకోబోయాడు సుధాకర్! కాని...ఆ కొమ్మ అందాలంటే ఆ అబ్బాయి మరింతపొడుగు ఎదగవలసి వుంటుంది!

"సుధా! వద్దు! పోదాం! రా!" అనే శశి పిలుపుల్ని లెక్కచేయకుండా, ఎలాగైనా పువ్వు కోసి శశికందించాలని కృతనిశ్చయుడైన సుధాకర్ ప్రక్కనున్న సుంకేసల చెట్టు మీదకు అతికష్టంమీద ప్రాకాడు. అలా ప్రాకుతున్నప్పుడు కాళ్లు, చేతులు జీరుకపోతున్నా అతడు లెక్కచేయలేదు! క్రిందనున్న శశి గుండెలు వేగంగా కొట్టుకుంటున్నవి. కనురెప్పలలారుస్తూ బితుకుబితుగా తన చెలికానివైపే చూస్తోంది.

బుద్ధితెలియని ఆ చిన్నపిల్లల మధ్య ఆ అపూర్వప్రేమని యే అజ్ఞాతశక్తి ప్రభవింపజేసిందో! 'శశి మోజుపడింది. కాబట్టి యేలాగైనా ఆ పువ్వుని కోసివ్వాలి' ఇదే చిన్ని సుధాకర్ ఆకాంక్ష!

'నాకా పువ్వు లేకున్నామానె. నా కోసం సుధాకర్ ప్రమాదంపాలైతే...' ఇదీ బాలశశి ఆవేదన!

ఏలాగైతేనేం సుంకేసల కొమ్మమీదికి ప్రాకి నిలుచున్నాడు సుధాకర్! మిలమిలా మెరుస్తున్న పువ్వు చేతికందే దూరంలో వుంది. ఒక్కసారి కళ్ళు క్రిందికివంచి చెట్టు క్రింద నిలుచున్న శశివంక చూశాడు సుధాకర్. నిర్నిమేషంగా శశికూడ సుధాకర్ కదలికల్నే గమనిస్తోంది. ఇద్దరి కళ్లూ కలిశాయి. ఆనంద జ్యోత్స్నలు వెలిగిపోతున్నవి ఆ బాలు కళ్లలోను.

"శశీ! పువ్వు త్రుంచుతున్నా. జాగ్రత్తగా పట్టుకోవాలి సుమా! క్రింద రాళ్లపైన బడితే రెక్కలు విరిగిపోతాయి" అంటూ సుధా చేయిచాచాడు.

మరో క్షణంలో...

పువ్వు క్రిందబడుతుంది...

శశి కోరిక ఈడేరుతుంది.

రాక్షసుని జయించిన రాజకుమారునిలా చిన్ని సుధాకర్ శశిబాల వంక గర్వంగా చూస్తాడు.

కాని...పూరెమ్మతోపాటు సుధాకర్ నిలుచున్న పెళుసు సుంకేసల కొమ్మకూడ విరిగింది.

ఇదరి బాలల నోటినుంచి ఒకేసారి ఆర్తనాదాలు వెలువడ్డాయి.


క్రొత్తపూ మొక్కల అంట్లు త్రొక్కి వాటిమధ్య వుంచిన రాళ్లపై సుధాకర్ 'దబ్'మని పడటం, పిల్లల కేకలువిన్న పెద్దలు తోటలోకి పరుగెత్తుకరావటం రెండూ ఒకదాని వెంట ఒకటి జరిగిపోయాయి.

ఆ రాత్రి రామారావు కుటుంబానికి భీకర కాళరాత్రిగా మారిపోయింది!

## 3

చాల యెత్తునుంచి గాకున్నా సరిగా కొనదేలిన రాతిపైన తలబడినందుచేత పెద్ద గాయమే తగిలింది సుధాకర్‌కు. ధారాప్రవాహంగా రక్తం కారిపోయింది. దెబ్బమూలంగాను, భయంచేతను స్పృహ కూడా తప్పిపోయింది. సీతమ్మ శారదలు గుండెలు బాదుకున్నారు. డాక్టర్ వచ్చాడు. పరీక్షిస్తున్నాడు. కుటుంబంలోని వారంతా శిలాప్రతిమల్లా నిలుచుండి డాక్టర్ వైపు, పిల్లాడి వైపు చూపులు నిగిడిస్తున్నారు. విశాల నయనాలలో క్రమ్మిన కన్నీటితో తలుపు చాటునుంచి బితుకు బితుకుగా చూస్తోంది శశి. సుధాకర్‌కి దెబ్బతగలడం శశిమూలంగా సంభవించిందనే వుక్రోషంతో శారద ఆ అమ్మాయి మీద నిప్పుల వర్షం కురిపిం

Ravi Inks




రవి ఇంక్స్
రోఖ బహుమతులతో అన్ని క్వాలిటీ పెన్నులకు ఉపయోగమైనవి.
హోల్ ఏజంట్లు:
న్యూస్టార్ & కో;
మద్రాసు-21.
SWASTIK

# ★ కలహ కారణం ★

-చింది. 'ఇటు వపుకిక రాక! వెళ్లు!' అని గద్దించి తరిమి వేశింది కూడ. అందుకే శశి లోనికొచ్చేందుకు సాహశించ లేక తలుపు చాటునుంచి ఆ(తంగా తొంగిచూస్తోంది.

గంభీర నిశ్శబం భంగమయింది. డబ్బరు కట్టుకట్టి ఇంజెక్షన్ కూడ ఇచ్చి డాక్టర్ ప్రక్కకు వచ్చాడు. తడబడే మాటలతో "డాకర్!....ఎలా......" రామారావు తొ(టుపడ్డాడు. జవాబేలా వుంటుందో నసే దిగులు ముగ్గురిని అక్షణంలో ఆవరించి వుక్కిరి బిక్కిరి చేసింది.

అనుభవజ్ఞుడైన డాక్టర్ పెదవుల పైకి చిరునవ్వు తెచ్చిపెట్టుకుంటూ "రకం చాల నష్టమైంది. అదృష్టవశాత్తు షాక్ గుండెకి కొట్టిందిగాదు. అర్ధగంటకోమాటు మందు వాడండి. తిరిగి మరో గంటలోగానే వచ్చి చూస్తాను" అని నిష్క్రమించాడు.

ఇంటిల్లి పాది కళ్ళలో వత్తులు వేసు కున్నట్టు కనురెప్పలైనా ఆలార్పకుండా పిల్లాడి వంకే చూస్తున్నారు. ఆడాళ్లిద్దరి కన్నులనుండి అశ్రువులు జాలువారు తున్నాయి. రామారావు స్తబ్దుడైనట్లు చైతన్యరహితంగా నిలుచున్నాడు. అలావున్న ఆ ముగురూ ఒక్కసారిగా వెనుదిరిగిచూశారు. నిశ్శబ్దంగా నేరోదిస్తూన్న ఆ అమ్మాయి. వెక్కిళ్లు వారికి వినిపించనే వినిపించాయి రామారావు తలుపు వేపుకి పొబోయాడు. కాని...అంతలోనే శారద మరింక ఆగలేక "ఛీ! దయ్యమా! శనిలా తిరిగీ దాపురించావ్!" అని గదిమింది. ఆమె సజలనయనాలు అరుణిమను దాల్చినవి. కన్నీటితో ఆమె గొంతు బొంగురుపోయినట్టుంది.

రామారావు, సీతమ్మలదిచూచి మౌనంగా తలలు వంచుకున్నారు. 'భోరు'మని వెక్కి వెక్కి యేడుస్తూ చిన్నారిశశి వెళ్లిపోయింది.

మరోగంటసేపటికల్లా సుధాకర్ కాళ్ళు చేతులు కదిలించాడు. శారద మంచంపైకి వంగి స్పూన్తో పిల్లాడినోట్లో మందు వేస్తూ "బాబూ! నాన్నా!" డగుత్తుక తోపిలిచింది.

సుధాకర్ మెల్లగా కళ్ళు తెరచినట్లే తెరచి తిరిగి మూసుకున్నాడు. అతని పెదవులు మెలమెల్లగా తెరుచుకున్నవి.

"వష్...వష్...పువ్వు...దొరికిందా!" అన్నాడు.

శారద పిలాడి చుబుకాన్ని స్పృశిస్తూ "బాబూ! సుధా! ఇటుచూడు! అమ్మని నాన్నా!" అంది.

సుధాకర్ తిరిగి కళ్ళు తెరిచాడు. కాని...శారద వేపు చూడనే లేదు ఆ అబ్బాయి హీనస్వరం తిరిగి "వష్...... వష్..." అని పలువరించింది.

అంతలోనే డాక్టర్ కూడా ప్రవేశించాడు. పిల్లాడికి స్పృహరావటం చూచి అతడు ఆనందభరితుడయ్యాడు. నాడి చూచాడు. టెంపరేచర్ చాల హెచ్చుగా వుంది. వళ్లంతా సలసలా కాగిపోతూన్నట్టుంది.

కళ్ళుమూసుకునే తిరిగి అప్పుడప్పుడు 'వష్' 'వష్' అంటున్నాడు సుధాకర్!

పిలాడి పలువరింతల్ని గమనిస్తోంటే శారద మెదడు అంత దుఃఖంలోను తీవ్రంగా పనిచేసింది. నవ మాసాలు మోసి, కని పెంచి ప్రాణంలో ప్రాణంగా చూచుకునే తన పిలాడి లేత హృదయంలో తనకంటె నిన్నగాక మొన్న పరిచయమైన ఆ చిన్న శశి అంతగా హత్తుక పోయిందా? ఏమిటిది? తనలో తాను గట్టిగా ప్రశ్నించుకుంది. జవాబుకోసం ఆమె మెదడులోని మడతలు తీవ్రంగా శోధించుకున్నవి. అవును! తన భర్త జీవితంలోకి తను అయిదారేళ్లక్రింద మాత్రమే ప్రవేశించింది. అయినా ఆయన హృదయం తనకర్పించాడు. దాంతో తృప్తిపడిందాతను! ఆయన, ఆయన అలవాట్లు, కుటుంబవిధానాలు తన భావాలకి అనుగుణంగాను, తన ఇచ్ఛననుసరించి జరగాలని భావిస్తుంది; ప్రయత్నిస్తుంది; ఆరాటపడుతుంది. తత్ వ్యతిరిక్తంగా యేమైనా జరుగుతే తను విలవిల్లాడుతుంది. కాని...అత్తయ్య...వార్ని కన్నది. పెంచింది. చిన్ననాటనే భర్త మరణించినా తన జీవితమే ఆయన బతుక్కు

వణంగా పెట్టి విద్యాబుద్ధులు చెప్పిం... ప్రయోజకుడ్ని చేసింది. తన(పేమ నిధా నైన కొడుకు జీవిత గమనమూ, కుటు... బమూ తన భావాలకి అనుగుణంగా వుం... లని ఆమెకూడ స్వతహాగా భావించటం... తప్పేముంది? అందుకే తమ ఇద్దరి మ... సంఘర్షణలూ, కీచులాటలు. తనదాకా ... గాని తెలియదనే లోకోక్తి ఎంత స... మైంది! ఒక వ్యక్తిని మరో వ్యక్తి ... ఢంగా (పేమిస్తూన్నప్పుడు, మూడో వ్య... వచ్చి మొదటి వ్యక్తి (పేమిస్తున్న వ్య... (పేమించటమే గాకుండా ఆ వ్యక్తి ... యాన్నే చూరగొంటే,...మొదటి, మూ... వ్యక్తులు స్వతహాగా ఎంతమంచి వా... వారిద్దరి మధ్యా ఈర్ష్యాసూయలు ప్రభ... యేమో! ఈ కలహ కారణమెంతో సు... మైంది! అత్తయ్య జీవితంలో తనలాగే, ... జీవితంలో చిన్నారి శశి! పాత్రల ప... గాని భావ పరివర్తన మామూలే! అ... య్యతో పోల్చుకుంటే తనెంతో (క... రాలు! నోరులేని అమాయిక బా... గద్దించి మరీ తరిమి వేశింది.

మరిక ఆలోచించలేక పోయింది శా...

"అత్తయ్యా!" సీతమ్మ రెండు చే... గట్టిగా పట్టుకొని "అత్తయ్యా! ... హృదయమేమిటో నేడు తెలిసింది. ... తీసుకురా అత్తయ్యా! బాబుని (బతి... కుందాం!" పిచ్చిగా అరిచింది శారద.

శారద చర్యకు డాక్టరుతోపాటు ... కొడుకులిద్దరుకూడ విస్తుపోయారు. ... క్షణంలోనే రామారావు విచారవద... ఒక దరహాసరేఖ తళుక్కుమంది.

శశిని తీసుకరాను వెళుతున్న సీ... చెవిలో యేదో చెప్పాడు డాక్టర్. ... పరుగున వెళ్ళింది.

మరికొంత సేపటిలోనే అరుణవ... మిలమిలా మెరసే ఎర్రగన్నేరుపువ్వు ... కొని దీనవదనంతో సీతమ్మవెంటవచ్చి... శారద రెండుచేతులతోను ఎతుకొ... గుండెలకు హత్తుకుంటూ "బాబూ! సు... శశి! ఇదుగో" అంది మంచం మీ... వంగుతూ.

సుధాకర్ కళ్ళు తెరిచాడు. శశి... చేతిలోని ఎర్రగన్నేరుపువ్వుని చూ... అతని పెదవులపైకి ఒక దరహాసం వ... 'వ...ష్' అని తిరిగి శారదముఖ... చూస్తూ "అమ్మా!...నొప్పి...అ... అన్నాడు.

ఈ దృశ్యాన్ని చూచిన గదిలో... కళ్ళన్ని ఆర్ద్రములయ్యాయి. డాక్ట... నవ్వు చిందిస్తూ "మరింకేం పర్వాలేదు." ... కగా గాలి పీల్చుకున్నాడు.

నాటినుంచి రామారావు కుటు... అత్తాకోడళ్ళమధ్య యేలాటి పొరుప... లాటలు లేవు. పిల్లల ప్రవర్తన పెద్దల... పెట్టింది!


పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణా
గర్భాశయ టానిక్
Diamond Jubilee
1898 1958
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్,
మదరాసు-17.